

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

బుధవారం 2 జులై 2025 - పేజీలు 8




చేపల మేతగా చికెన్ వ్యర్థాలు.. ప్రజారోగ్యంతో వ్యాపారుల చెలగాటం చికెన్, మటన్‌తో పోల్చుకుంటే కొవ్వు తకువగా ఉంటుందని చేపలు తినేవారికి చేదు వార్త.. సముద్రం లేదా నదుల్లో పట్టే చేపలు తింటే ఫర్వాలేదు.. కానీ, చెరువుల్లో పెంచే చేపలు తింటే మాత్రం అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నది.. ఎందుకంటే.. చేపలకు వేస్తున్న మేత ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందని వైద్యులు గుర్తించారు.. చేపల మేతకు అవసరమైన ముడి పదార్థాల ధరలు పెరగడంతో కోళ్ల వ్యర్థాలను చేపలకు ఆహారంగా వినియోగిస్తున్నారు.. దీంతో కొందరు భారీగా కోళ్ల వ్యర్థాలను సేకరించి, చేపల పెంపకందార్లకు అమ్ముతున్నారు.. ఈ వ్యాపారం కోట్లలో కాసులు కురిపిస్తుండటంతో కోళ్ల వ్యర్థాల వ్యాపారానికి ఉమ్మడి గుంటూరు జిల్లా అడ్డాగా మారింది. ఉదయం రాత్రి వేళల్లో యదేచ్ఛగా కోళ్ల వ్యర్థాలను తీసుకువెళ్లి చేపల చెరువుల్లో వేస్తున్నారు... ప్రజల ప్రాణాలతో మాఫియా చెలగాట మాడుతున్న అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. చేపలు పెరిగే చెరువులో కోళ్ల వ్యర్థాలైన తల, కాళ్లు, కోళ్ల పేగులను చెరువుల్లో వేస్తున్నారు. దీనివల్ల ఆ చుట్టుపక్కల ప్రాంతాలు దుర్గంధంతో వాసన కొడుతున్నాయి. పర్యావరణ పరిరక్షణ కూడా దెబ్బతింటోంది. ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా చికెన్ షాపుల నుండి కోళ్ల వ్యర్థాలను సేకరించి ఎందుకు ఒక మాఫియా పెద్ద ఎత్తున చక్రం తిప్పుతూ ఉందని తెలుస్తోంది..ప్రతి రోజూ పల్నాడు, గుంటూరు జిల్లాల నుంచి వేల టన్నుల చికెన్ వేస్ట్‌ను అక్రమంగా రకరకాల ప్రాంతాలకు తరలిస్తున్నారు.. కోళ్ల వ్యర్థాలతో చేపలను పెంచడం చట్టవిరుద్ధమైనప్పటికీ యథేచ్ఛగా ఈ దందాను కొనసాగిస్తున్నారు..

- గుంటూరు/పల్నాడు జిల్లాల నేటి దినపత్రిక సూర్య బ్యూరో

### కోడి వ్యర్థాల్లో

# కోట్ల మాఫియా..!

- చికెన్ షాపుల నుండి కోడి వ్యర్థాల సేకరణ
- ప్రజల ప్రాణాలతో చికెన్ వేస్ట్ మాఫియా చెలగాటం
- చేపలకు ఆహారంగా కుళ్ళి పోయిన చికెన్ వేస్ట్
- ఉదయం, రాత్రి వేళల్లో కోళ్ల వ్యర్థాల తరలింపు
- చెరువుల్లో చేపలకు మేతగా పేగులు, తల, చర్మం వ్యర్థాలు
- కన్నెత్తి చూడని సంబంధిత అధికారులు

మీకు చేపలు అంటే ఇష్టమా..? వారంలో రెండు, మూడు సార్లు పులుసు లేదా ఫ్రై లాగిస్తున్నారా..? చికెన్ మటన్‌తో పోల్చుకుంటే కొవ్వు తక్కువగా ఉంటుందని చేపలు ప్రిఫర్ చేస్తున్నారా..? సముద్రం లేదా నదుల్లో పట్టే చేపలు తింటే పర్వాలేదు. కానీ చెరువుల్లో పెంచే చేపలు తింటే మాత్రం, మీరు షెడ్డు కెళ్లిపోవడం ఖాయం..! ఎందుకంటే వాటికి వేస్తోన్న మేత అలాంటిది. పెద్దగా ఖర్చు లేకుండా.. పెద్ద మొత్తంలో లాభాలు అర్జించాలన్న ఉద్దేశంతో కొందరు చేపల చెరువుల యజమానులు ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. కాసులు కురిపిస్తున్న కోడి వ్యర్థాల వ్యాపారానికి పల్నాడు, గుంటూరు జిల్లాలు అడ్డాగా మారాయి అంటే.. అవుననే సమాధానం వినపడుతోంది. ప్రతి రోజు వందల టన్నుల చికెన్ వేస్ట్ ను అక్రమంగా

మిగతా 3వ పేజీలో



### చెట్టినాడు, భవ్య సిమెంటు కంపెనీల

# బాధితులకు పరిహారం అందజేత

- రూ.1.22 కోట్ల పరిహారం అందజేత
- 50 మందికి ఉద్యోగ ధ్రువీకరణ పత్రాలు అందజేసిన ఎంపీ, గురజాల ఎమ్మెల్యే
- ఆనందం వ్యక్తం చేసిన బాధితుల కుటుంబాలు

**దాచేపల్లి, మేజర్ న్యూస్ :** చెట్టినాడ్, భవ్య సిమెంట్ కంపెనీల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకుంటున్నామని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు మంగళవారం దాచేపల్లి పెద్ద గార్లపాడు గ్రామంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి పంట, , ఇళ్ల నష్టపోయిన బాధితులకు పరిహారం అందజేశారు. దీంతోపాటు భూములు కోల్పోయిన రైతు కుటుంబాలకు ఉద్యోగ అవకాశాలు కల్పించారు. దీనికి సంబంధించి దాచేపల్లి మండలం, పెదగార్లపాడు గ్రామంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించడం స్థానికులు హర్షం వ్యక్తం అవుతోంది. ఈ ఫ్యాక్టరీలు ఉన్న పల్నాడు జిల్లా, దాచేపల్లి మండలంలోని.. పెదగార్లపాడు, తక్కెళ్ళపాడు, కేసానుపల్లి, తంగెడ గ్రామాలకి సంబంధించి..బాధితులకు రూ ఒక కోటీ 22 లక్షల 62వేల 850 రూపాయల పరిహారాన్ని అందజేశా రు. భూములు కోల్పోయిన రైతు కుటుంబాల్లోని 50 మందికి ఉద్యోగ నియామక పత్రాలను ఫ్యాక్టరీల తరుపున బాధితులకు అందించారు. దీంతో ఎంతోకాలంగా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నా కుటుంబాల్లో ఆనందం వ్యక్తమైంది. ఈ విషయంలో మాట నిలుపుకున్న గురజాల ఎమ్మెల్యే యరపతినేని. శ్రీనివాసరావును, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలను బాధిత కుటుంబాలు, గ్రామస్తులు అభినందించారు. ఈ సందర్భంగా వారు ఇరువురు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి పని చేస్తోందని చెప్పారు. పేదలను ఆదుకోవడమే ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంటరీ పార్టీ నేత, ఎఫ్‌సిఐ ఆంధ్రప్రదేశ్ చైర్మన్, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు , డిఆర్ఓ మురళి , ఆర్డీవో మురళి ఇతర అధికారులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పొగాకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయండి

### రోడ్డెక్కి పెదనందిపాడు రైతులు- నిలిచిపోయే ట్రాఫిక్

**ఎదనందిపాడు, మేజర్ న్యూస్**

పొగాకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని రైతు సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం పెదనందిపాడు పాత బస్టాండ్ సెంటర్లో రైతులు రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెదనందిపాడు, కాకుమాను మండలాలలో పొగాకు రైతులు పాల్గొన్నారు. తమ మండలాల పరిధిలోని పొగాకును కొనుగోలు చేయడానికి కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని రాస్తారోకో నిర్వహించిన రైతు సంఘాలు, రైతులు డిమాండ్ చేశారు. పాత మద్రాసు రోడ్డు మీద సుమారు గంటన్నర పాటు రైతులు బైఠాయించారు. దీనివల్ల సుమారుగా కిలోమీటర్ మేరకు ట్రాఫిక్ నిలిచిపోయింది. రాస్తారోకోను ఉద్దేశించి రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్ కుమార్







మాట్లాడుతూ పొగాకు చేతికి వచ్చి నాలుగు నెలలు గడిచినా కొనుగోలు చేయకుండా ప్రభుత్వం తాత్సారం చేస్తోందని విమర్శించారు. దీంతో చేతికి వచ్చిన పొగాకును అమ్ముకోలేక రైతులు తీవ్ర ఇబ్బందులను పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.. రైతు సంఘాల ఆందోళన ఫలితంగా గత నెలలో రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. కానీ సుమారుగా 11 వేల ఎకరాలు

మిగతా 3వ పేజీలో

## జన సురక్ష శిబిరాలకు ఘనంగా శ్రీకారం



**తెనాలి, మేజర్ న్యూస్ :** విత్త శాఖ, భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామీణ స్థాయిలో ఆర్థిక సేవలను విస్తరించేందుకు చేపట్టిన “జన సురక్ష 3 నెలల సాట్యురేషన్ క్యాంపెయిన్ (01.07.2025 – 30.09.2025)”కు గుంటూరు జిల్లాలో కొలకలూరు గ్రామంలో మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ పర్యవేక్షణలో గుంటూరు జిల్లా లీడ్ బ్యాంక్ ఆఫీస్ సంబంధిత యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొలకలూరు శాఖ సమన్వయంతో నిర్వహించారు. ప్రారంభ కార్యక్రమంలో పంచాయతీ ప్రజా ప్రతినిధులు, బ్యాంకు అధికారులు, గ్రామస్థాయి ఉద్యోగులు, స్వయం సహాయ బృందాల సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ శిబిరంలో ప్రజలకు అందించబడుతున్న ముఖ్యమైన సేవలను. వెల్లడించారు

–జన్ ధన్ ఖాతాలు ప్రారంభం,

–జీవన్ జ్యోతి, సురక్ష బీమా పథకాలలో నమోదు,

–అటల్ పెన్షన్ యోజనలో సభ్యత్వం నమోదు చేసుకోవటం జరుగుతుంది.

–పాత ఖాతాల కేవైసీ పునర్విశ్లేషణ చేస్తారు

–డిజిటల్ మోసాలపై అవగాహన కల్పిస్తారు.

ఈ సందర్భంగా ఏ ఎల్ బి ఎం శ్రీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, “ప్రతి పౌరుడికి బ్యాంకింగ్, బీమా, పెన్షన్ వంటి ఆర్థిక సేవలు అందుబాటులో ఉండేలా చేయడమే ఈ శిబిరాల ఉద్దేశ్యం అని, ప్రజలు దీన్ని సద్వినియోగం చేసు కోవాలని తెలిపారు. ఇలాంటి శిబిరాలు జిల్లా నలుమూలలా గ్రామ పంచాయతీ స్థాయిలో మూడు నెలల పాటు కొనసాగనున్నాయి” అని పేర్కొన్నారు. ఈ ప్రారంభ శిబిరానికి ముఖ్య అతిథులుగా ఏపీఎం కే జయశ్రీ , ఫైనాన్షియల్ ఇన్క్లూజన్ ఇన్‌ఛార్జ్ శ్యామ్ ప్రసాద్ కొలకలూరు బ్రాంచ్ మేనేజర్ హర్ష, పంచాయతీ కార్యదర్శి కరీముల్లా, సీఎఫ్ఎల్ సభ్యులు పాల్గొన్నారు.

## సుపరిపాలన అందిస్తున్న ఎన్డీయే కూటమి ప్రభుత్వం

**ఎమ్మెల్యే గళ్ళా మాధవిలి**



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఏపీ ప్రజలకు ఎన్డీయే కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తోందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేసారు. మంగళవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 18వ డివిజన్ రామనామ క్షేత్రం 5వ లైన్ నందు 93 లక్షలతో సిసిరోడ్డు, సి సి డ్రైన్లు 24వ డివిజన్ లోని పీకల వాగుపై 28 లక్షల వ్యయంతో కల్వర్టు నిర్మాణానికి, మొత్తం 1.21 కోట్ల రూపాయల అంచనాల వ్యయంతో నిర్వహించ తలపెట్టిన వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి, నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర (నాని)లు శంకుస్థాపన చేశారు. అనంతరం లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణి చేసారు. అదే విధంగా డాక్టర్స్ డే సందర్భంగా చిన్నపిల్లల వైద్య నిపుణురాలు డాక్టర్ సుస్మితను ఎమ్మెల్యే, మేయర్ సత్కరించారు .అనంతరం ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ ప్రజలు విధ్వంసం నుండి వికాసం వైపు నడిచి ఏడాది పూర్తయిందని, అభివృద్ధి, సంక్షేమం అమలు చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుకు సాగుతున్నారని, గడిచిన వైసీపీ పాలనలో మంత్రులు, ఎమ్మెల్యేలు 4 సంవత్సరాల తరువాత కూడా ప్రజల్లోకి వెళ్లటానికి భయపడ్డారని, వారు చేసిన అవినీతి, విధ్వసం, హత్యారాజకీయాలు అలా ఉండేవని, తమ ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది సందర్భముగా ప్రజలు సంబరాలు చేసుకున్నారని, ఇచ్చిన హామీలు తూచా తప్పకుండా అమలు చేస్తూ, తాము “సుపరిపాలనలో తొలి అడుగు” కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి గర్వంగా వెళు న్నామని ప్రజల చేత “ఇది మంచి ప్రభుత్వం” అనిపించేలా ముందుకు వెళు న్నామని, ప్రజలందరి మద్దతు తమ ప్రభుత్వానికే ఉంటుందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు నిమ్మల రమణ, అడకా పద్మావతి, ఉప్పథల సాంబ,రాజీవ్ ఆనంద్, ఉల్లి గోపాల కృష్ణ,వద్రాణాం హరిబాబు, జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరావు, ఆళ్ల హరి,అడపా బాబు, బాబు, బుడే,తుమ్మల నాగేశ్వరరావు,కోటేశ్వరావు,జానీ బాషా,ప్రమీల, ఈడే మురళి తదితరులు పాల్గొన్నారు.

# అనిర్వచనీయ సేవలకు - ఆత్మీయ వీడ్కోలు



**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్ :** ఉద్యోగ విరమణ పొందిన షేక్.అల్లాబక్షు మరియు డి గాలయ్య ని ఘనంగా సన్మానించి, ఆత్మీయ వీడ్కోలు పలికిన జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాస రావు ఐపీఎస్ మరియు హెూంగార్డు ఆర్ ఐ ఎస్. కృష్ణ ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఉద్యోగ విరమణ అనేది ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ఎదుర్కోవల సిన ఘట్టం ఇప్పటి వరకు ఇన్ని రోజులు ప్రజలకు సేవ చేయుటలో తనమునకలై అహర్నిశలు శ్రమించి, ఒక్కసారిగా ఉద్యోగ విరమణ పొందటం కొంచెం బాధ కలిగినప్ప టికీ, మిగిలిన జీవితం మన కొరకు మనం గడపడానికి వచ్చిన అవకాశం గా భావించి కుటుంబం, బంధుమి త్రులతో కలిసి సుఖసంతో షాలతో, ఆరోగ్యంగా ఆనందంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు న్నాను అని తెలిపారు. పోలీస్ శాఖలో ఇన్ని రోజులు సేవలందిం చడా నికి వారికి సహకరిం చిన కుటుంబ సభ్యులకు, బం ధు మిత్రుల కు కృతజ్ఞ తలు అని తెలిపారు .ఉద్యోగ విరమ ణ అనం తరం ఏ విధమైన అవసర ం వచ్చిన మీకు,మీ కుటు ంబ సభ్యు లతోపా టు మేము కూడా తోడుం టామని, ఏ అవస రం వచ్చిన పోలీస్ శాఖ తరపున మా వంతు సహా యాన్ని అందిస్తామని ఎస్పీ ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. ఆరోగ్య ంపై దృష్టి సారిస్తూ, ఆహ్లాదకరంగా గడపాలని తోటి ఉద్యోగులు మరియు ప ల్నాడు జిల్లా పోలీస్ వారు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు హెూంగార్డు ఆర్ ఐ కృష్ణ పాల్గొన్నారు....

# ఎస్‌బిఐ 70వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**నరసరావుపేట మేజర్ న్యూస్ :** భారతీయ స్టేట్ బ్యాంకు 70వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను రీజనల్ ఆఫీస్ నరసరావుపేట నందు రీజనల్ మేనేజర్ పి.రవికుమార్ మరియు సిబ్బంది ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీఈవో చంద్రకళ పాల్గొన్నారు.ఈ సందర్భంగా పట్టణంలోని అమ్మానాన్న ప్రేమాలయం ఆశ్రమానికి రెండు సింగిల్ కాట్స్, బెడ్స్, నిత్యవసర సరుకులు అందించారు .అనంతరం కేక్ కట్ చేసి ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆర్ఎం రవికుమార్ మాట్లాడుతూ భారతీయ స్టేట్ బ్యాంకు ప్రతి భారతీయుడు గుండె చప్పుడు అని,కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు భారతదేశంలో ప్రజలకు అత్యున్నత సేవలను అందిస్తున్న ఎస్బిఐ నరసరావుపేట రీజియన్ లో ఈరోజు గురుబ్రహ్మ అనే స్కీమును ప్రారంభించామని అన్నారు.చదువు చెప్పి మన ఎదుగుదలకు ప్రోత్సాహించిన గురువుల కోసం మన బాధ్యతగా సహకరించాలి అనే గురుబ్రహ్మ స్కీమును పరిచయం చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన డీఈవో చంద్రకళ కు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఎం తో ప్రేమ్, బాలాజీ, బాల గణేష్,చిన్నపరెడ్డి, రామకృష్ణ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు....

# బనకచర్ల ప్రాజెక్టు ఆలోచన ఇకనైనా ఆపండి

**పర్యావరణ శాసిస్త్రవేత్త ప్రొఫెసర్ కె. బయ్యపురెడ్డి వెల్లడి**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఆంధ్రప్రదేశ్‌లో నిర్మాణంలో ఉన్న పలు నీటిపారుదల ప్రాజెక్టులను పూర్తి చేయకుండానే మరో భారీ ప్రాజెక్టును 82 వేల కోట్ల రూపాయలతో నిర్మించ తలపెట్టడం అర్ధ రహితమని, కేంద్ర అటవీ పర్యావరణ నిపుణుల కమిటీ బనకచర్ల ప్రాజెక్టును తిరస్కరించి ఆ ప్రతిపాదనను వెనక్కి పంపిన తర్వాత నైనా రాష్ట్ర ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టుకు స్వస్థి పలకాలని ప్రముఖ పర్యావరణ వేత్త ఆంధ్రప్రదేశ్ లో 18 నీటిపారుదల ప్రాజెక్టులకు, దేశవ్యాప్తంగా 40 నీటిపారుదల ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు తెప్పించిన ప్రొ.ఎం కె. బయ్యపు రెడ్డి తెలిపారు. ఈనెల 1వ తేదీన గుంటూరులోని జనచైతన్య వేదిక హాలులో బనకచర్ల ప్రాజెక్టుపై జరిగిన మీడియా సమావేశంలో ప్రొఫెసర్ కె. బయ్యపు రెడ్డి ప్రధాన వక్తగా ప్రసంగించారు. ప్రాజెక్టు అవసరమా ? అని ప్రశ్నిస్తూ ఆర్థిక, సాంకేతిక, సామాజిక, పర్యావరణ పరమైన అంశాలను పరిగణన లోకి తీసుకోకుండా, నీటిపారుదల నిపుణులతో సంప్రదించకుండా హడావిడిగా ప్రతిపాదనలను రూపొందించి కేంద్రానికి పంపడం అవివేకమన్నారు. అప్పుల పాలైన రాష్ట్రంలో మరో 82 వేల కోట్లు ఒక్క భారీ ప్రాజెక్టు పై వెచ్చించడం, 48వేల ఎకరాల భూమిని సేకరించడం, అందులో 17 వేల ఎకరాల అటవీ భూమిని వినియోగించడం, 27 కిలోమీటర్ల మేర సొరంగ మార్గాన్ని త్రవ్వడం, 400 కిలోమీటర్ల పైప్ లైన్ల నిర్మించడం లాంటి పనులు పూర్తి చేయడానికి 50 సంవత్సరాలు పడుతుందని, నేటి 82 వేల కోట్ల అంచనా వ్యయం నాటికి 8 లక్షల కోట్లగా పైగా చేరిన ఆశ్చర్య పడనక్కర్లేదన్నారు. 2004 లో 8 వేల కోట్ల అంచనాతో 150 అడుగుల ఎత్తుతో పోలవరం ప్రాజెక్టు నిర్మించాలని భావిస్తే నేడు 57




వేల కోట్లకు చేరిందని, పోలవరం పూర్తయ్యే నాటికి 80 వేల కోట్లకు చేరుతుందని వివరించారు. పోలవరం ప్రాజెక్టు వద్ద గల 180 అడుగుల నుండి 880 అడుగుల ఎత్తులో ఉన్న బనకచర్లకు నీటిని 9 చోట్ల పంపింగ్ చేయడం వ్యయ ప్రయాసలతో కూడుకున్న పని అన్నారు. గత 40 సంవత్సరాలుగా నిర్మాణంలో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులలో పులిచింతల ప్రాజెక్టు మినహా ఏ ఒక్క నీటిపారుదల ప్రాజెక్టు పూర్తి కాకపోవడం దురదృష్టకరమన్నారు. బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదన రాగానే తెలంగాణ ప్రభుత్వం గోదావరి నుండి 1000 టీ ఎం సి ల నీటిని కృష్ణా నది నుండి 500 టీఎంసీల నీటిని పొందాలని కుటిల ప్రయత్నం చేస్తుందన్నారు. పోలవరం నుండి రోజుకి రెండు టీఎంసీల చొప్పున 100 రోజుల్లో 200 టీఎంసీల నీటిని తరలించవచ్చునని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తుందని, అయితే ఆచరణలో సగటున ఏడాదికి 30 రోజుల కన్నా వరద నీటి లభ్యత ఉండదన్నారు. బొల్లాపల్లి వద్ద 150 టీఎంసీల సామర్థ్యంతో రెండు కొండల మధ్య రిజర్వాయర్ నిర్మించాలని భావిస్తున్నారని, ఈ కొండల రాతి పొరల్లో పగుళ్ళు ఉంటే గనుక నిల్వచేసిన 150 టీఎంసీల నీరు లీకయ్యే ప్రమాదం లేక పోలేదన్నారు. రాజకీయ, ఆర్థిక లబ్ధి కోసం ఓవైపు రాజధాని పేరుతో రెండు, మూడు పంటలు పండే లక్ష ఎకరాల భూమిని సమీకరించడం, మరోవైపు కరేడు, ఉలవపాడు ప్రాంతాలలో అత్యున్నతమైన మామిడి పండ్లు పండే 8 వేల ఎకరాల సారవంతమైన భూమిని సోలార్ విద్యుత్ కోసం రాష్ట్ర ప్రభుత్వం సేకరించ తలపెట్టడం ప్రమాదకరమన్నారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ ఏడాది కూటమి పాలనలో 1,60 వేల కోట్లకు పైగా అప్పులు చేయడం, భూ దాహంతో సారవంతమైన భూములను విధ్వంసం చేయడంతో పాటు నేడు 82 వేల కోట్లతో మరో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించ తలపెట్టడం దుర్మార్గమన్నారు. 25 వేల కోట్ల రూపాయలతో నిర్మాణంలో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులు అన్నింటిని పూర్తిచేసే అవకాశం ఉందని వివరించారు. పోలవరం ప్రాజెక్టును 45.72 మీటర్ల నుండి 41.15 మీటర్లకు తగ్గించడం ద్వారా పోలవరం ప్రాజెక్ట్ ఒక బ్యారేజ్ గా మారే ప్రమాదం ఉందని తెలిపారు. ఇండో సోల్ కంపెనీకి, షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ లకు గత ప్రభుత్వం లబ్ధి చేకూరిస్తే, నేటి ప్రభుత్వం కూడా అదే త్రోవలో పయనిస్తుందని, సూర్యరశ్మి అపారంగా ఉండే బీడు, చౌడు భూములు, పంటలకు యోగ్యం కాని భూములు లక్షలాది ఎకరాల అందుబాటులో ఉండగా, సారవంతమైన పంట భూములను వేలాది ఎకరాలు సేకరించి ఇండోసోల్ సంస్థకు అప్పగించే ప్రయత్నాన్ని విరమించుకోవాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ కు బనకచర్ల ప్రాజెక్టు గుదిబండగా మారుతుందని కేంద్ర అటవీ పర్యావరణ నిపుణుల కమిటీ సూచన మేరకు బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదన విరమించుకోవాలని కోరారు. మీడియా సమావేశంలో ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ డి.ఏ.ఆర్. సుబ్రహ్మణ్యం, సామాజిక విశ్లేషకులు టి. ధనుంజయ రెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# బీసీ సంక్షేమ హాస్టల్‌ని పరిశీలించిన ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు, మేజర్ న్యూస్ :** బీసీ హాస్టల్ విద్యార్థులకు సదుపాయాకు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని మ గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని విద్యార్థులు కలెక్టర్ ను కలిసి తమకు బీసీ హాస్టల్ లో సదుపాయాలు కల్పించాలని కోరగా మంగళవారం ఎమ్మెల్యే నసీర్ స్వయంగా హాస్టల్ ను సందర్శించారు విద్యార్థులకు అవసరమైన సదుపాయాలపై ఆయన దృష్టి సారించారు. అక్కడ పరిస్థితులను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి పరిశీలించి వెంటనే సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. తాను ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే మొదటి ఫైల్ గా బీసీ సంక్షేమ హాస్టల్ గురించే సీఎం




చంద్రబాబు నాయుడు వద్ద ప్రస్తావించారని వెల్లడించారు. ఈ సందర్భంగా బీసీ హాస్టల్ లో రూముల నిర్మాణం,, మరుగుదొడ్ల ఏర్పాటు, లైబ్రరీ నిర్మాణం వంటి అంశాలపై దృష్టి సారించామని తెలిపారు. ఇక్కడ బీసీ హాస్టల్ లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాము చర్యలు తీసుకుంటామని భరోసా కల్పించారు. 2014 తెలుగుదేశం ప్రభుత్వంలో బీసీ సంక్షేమ హాస్టల్ నిర్మాణానికి రూ.2 కోట్లు నిధులు మంజూరు చేయించారని తెలిపారు. అనంతరం వచ్చిన కూటలి ప్రభుత్వం బీసీ సంక్షేమ హాస్టల్ గురించి గాలికి వదిలేసిందని వెల్లడించారు. అనంతరం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీ సంక్షేమ హాస్టల్ పై ప్రత్యేక దృష్టి సారించి నిర్మాణాన్ని పూర్తి చేశామని వెల్లడించారు.

## జిల్లాలో పారిశ్రామిక రంగంలో ఆర్థికాభివృద్ధి సాధించాలి

- పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సాహం
- గుంటూరులో ఇండస్ట్రియల్ ఎక్స్‌పోర్ట్ కమిటీ సమావేశం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

జిల్లాలో ఆర్థికాభివృద్ధిలో పారిశ్రామి స్థూల విలువను మరింతగా పెంపొందించేలా ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ లు, ఇండస్ట్రియల్ ఏర్పాటుకు అవసరమైన ప్రోత్సహాకాలను సత్వరమే అందించేలా పరిశ్రమల శాఖ తో పాటు సంబంధిత శాఖలు ప్రణాళిక ప్రకారం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని డీఆర్సి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ అధ్యక్షతన జిల్లా ఇండస్ట్రియల్ అండ్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ ( డీఐఈపీసీ) సమావేశం జరిగింది. సమావేశంలో అజెండాకు సంబంధించి చర్చించిన అంశాలపై జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్ తలో నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. మంగళగిరిలో ఏర్పాటు చేస్తున్న గోల్డ్ క్లస్టర్, హ్యాండ్లూమ్ శారీస్ క్లస్టర్ల పనులు వేగవంతం చేయాలన్నారు. మాడ్యూలర్ కిచెన్ క్లస్టర్ కు తాడికొండ, ప్రత్తిపాడు నియోజకవర్గంలో అవసరమైన స్థలాలు గుర్తించాలన్నారు. రాష్ట్ర స్థాయిలో ఎస్ఐపీబీ, ఎస్ ఐ పీ సీ లో జిల్లాలో అనమతులు మంజూరు చేసిన పరిశ్రమలకు సంబంధిత శాఖలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి నిర్దేశించిన నిబంధనల ప్రకారం




అనుమతులు మంజూరు చేయాలన్నారు. నియోజకవర్గాల్లో ఇండస్ట్రియల్ పార్కుల ఏర్పాటుకు గుర్తించిన స్థలాలను ఏపీఐఐసీ అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 45 ఎంఎస్ఎంఈ పరిశ్రమలకు ఇన్వెస్ట్మెంట్ సబ్సీడీ, రీయింబర్స్మెంట్ ఆఫ్ ఇంట్రస్ట్ సబ్సీడీ, రీయింబర్స్మెంట్ ఆఫ్ పవర్ కాస్ట్ సబ్సీడీకి సంబంధించి రూ.2,52,74,672/-లు మంజూరు చేస్తూ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ ఆమోదించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎస్ ఎస్ కే ఖాజావలి, జిల్లా పరిశ్రమల అధికారులు పాల్గొన్నారు.





## కోడి వ్యర్థాల్లో కోట్ల మాఫియా..!

(మొదటి పేజీ తరువాయి)

లటలపల్నాడు, గుంటూరు నుండి అనేక రకాల ప్రాంతాలకు తరలిస్తూ డబ్బులు సొమ్ము చేసుకుంటున్నారు కొందరు కేటుగాళ్ళు. కోడి వ్యర్థాలతో చేపల సాగు చట్ట విరుద్ధమని తెలిసి కూడా యథేచ్ఛగా రవాణా చేస్తున్నారు. అలాంటి చేపలను తింటే ప్రజల ప్రాణాలకు ప్రమాదమని తెలిసి కూడా తప్పు చేస్తున్నారు. ఈ కోడి వ్యర్థాల రవాణా వెనకున్న ముఠా సభ్యులు ఎవరు..? వేస్ట్ ను ఎక్కడికి తరలిస్తున్నారు..? ఈ డర్టీ దందాలో సూత్రధారులు, పాత్రధారులు ఎవరు..? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని చికెన్ షాపులలో మిగిలి పోయిన కోడి వ్యర్థ పదార్థాలను కొందరు కేటుగాళ్ళు సిండికేటుగా ఏర్పడి సేకరిస్తున్నారు. ఇలా సేకరించిన కోడి వ్యర్థాలను జిల్లాలతో పాటు తెలంగాణ రాష్ట్రంలో స్టాక్ పాయింట్లను ఏర్పాటు చేసి డంపింగ్ చేస్తున్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా డిసిఎం లు, ట్రాలీ ఆటోలు, కొన్ని రకాల వెహికల్స్ లో లోడింగ్ చేసి జిల్లాలతో పాటు రాష్ట్రాలలోని అనేక చేపల చెరువులకు తరలిస్తున్నారు. ఈ తంతు పగలు, రాత్రులు తేడా లేకుండా చక్కపెట్టేస్తున్నారు. ప్రతి రోజు వేల టన్నుల చికెన్ వేస్ట్ ను గుట్టుచప్పుడు కాకుండా పై ప్రాంతాలకు



తరలిస్తున్నారు అంటే వీరి నెట్‌వర్క్ ఏ రేంజ్ లో ఉందో అర్థం చేసుకోవచ్చు. స్థానికంగా ఉండే టీమ్ చికెన్ వ్యర్థాలను సేకరిస్తే.. మరో టీమ్ చేపల చెరువులకు తరలిస్తుంది. పల్నాడు, గుంటూరు జిల్లాల లోని ప్రతి చికెన్ షాప్ నుండి కోడి వ్యర్థాలను సేకరించి మినీ లారీలు, అశోక్ లై లాండ్ లలో చికెన్ వేస్ట్‌ను రకరకాల చెరువులకు తరలిస్తున్నారు. ఇదంతా కూడా ఉదయం స్టార్ట్ చేసి తెల్లవారుజామున 5 గంటల లోపు ముగించేస్తారు. ఇంతా జరుగుతున్నా అధికారులు, పోలీసులు ఏం చేస్తున్నారనే ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి. కోడి వ్యర్థాలను చేపల చెరువులకు తరలించడాన్ని నిషేధిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీవో ఎంఎస్ నంబర్ 56 ను 2016 లోనే తీసుకొచ్చింది. కోడి వ్యర్థాలను తిని పెరిగిన చేపలను మనుషులు తింటే అనేక రోగాలు వచ్చే అవకాశం ఉందని వైద్యులు కూడా హెచ్చరిస్తున్నారు. అయినప్పటికీ ఈ ముఠా సభ్యులు గత కొన్నేళ్లుగా ఎలాంటి భయం, బెనుకు లేకుండా యథేచ్ఛగా అక్రమ వ్యాపారం సాగిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. దీనిని అరికట్టాల్సిన పోలీస్, ఫిషరీస్, రెవెన్యూ అధికారులు ఎందుకు మౌనంగా ఉన్నారనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వేస్ట్ మాఫియా పై ప్రభుత్వం, పోలీసులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతో ఉంది.

## పొగాకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయండి

(మొదటి పేజీ తరువాయి)

సాగుచేసిన పెదనందిపాడు, కాకుమాను ప్రాంతాలలో పొగాకు కొనుగోలు కేంద్రాలను ఇప్పటివరకు పెట్టకపోవటం దారుణం అన్నారు. అదేవిధంగా కాకుమాను మండలం బి కే పాలెం లో బాపట్ల జిల్లాకు సంబంధించిన కొనుగోలు కేంద్రం ఏర్పాటు ఏర్పాటు చేయడం, అక్కడ కేవలం బాపట్ల జిల్లాకు సంబంధించిన రైతుల పొగాకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని, గుంటూరు జిల్లా రైతులకు అవకాశం లేదని, ఇదేదో వ్యాపారస్తులకు అనుకూలంగా పెట్టినట్లు అనుమానం ఉందని అన్నారు. పొగాకు పండిన ప్రాంతాలలో కొనుగోలు కేంద్రాలు పెట్టకుండా, 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న పెదకాకాని, 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న గుంటూరు తీసుకురమ్మని రైతులకు మెసేజ్లు పంపిస్తున్నారని తెలిపారు. దీనివలన రైతులకు అదనంగా రవాణా ఖర్చులు తోపాటు, తక్కువ రేటు వేయటం, రిజెక్ట్ చేసిన సరుకును వెనక్కి తీసుకురావడం సాధ్యం కాదన్నారు. ఇలాంటి ఇబ్బందికర పరిస్థితులలో పొగాకు నాణ్యత లేక, కొనుగోలుకు నోచుకునే అవకాశం ఉండదు అన్నారు. దీనితో రైతులు ఇప్పటికే ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపారు. మిగిలిన రైతులు అప్పులతో కుటుంబాలను పోషించుకోలేక మానసికంగా నలిగిపోతున్నారన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు పట్టించుకోకపోవడం పట్ల రైతులు తీవ్ర అసహనంతో ఉన్నారని తెలిపారు. ఈ రాస్తారోకో విఫలం చేయడానికి పోలీసులు ఎంత ప్రయత్నించినా రైతులు సంఘటితంగా రోడ్డుమీద భీష్మించుకు కూర్చొని, అవసరమైతే అరెస్టులు చేసుకోమని తెగేసి చెప్పడంతో పోలీసులు ఏమి చేయలేకపోయారు. ఎస్సై మధు పవన్ కలగజేసుకొని మండల తహసిల్దార్ కు ద్వారా మార్క్ ఫెడ్ డిఎం నరసింహారెడ్డి తో అజయ్ తో పాటు నాయకులు చర్చలు జరిపారు. ఈనెల ఏడవ తారీకు సోమవారం లోపు పెదనందిపాడు, కాకుమాను లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ లోగా ఏర్పాటు చేయకపోతే మరలా పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధమవుతామని అజయ్ హెచ్చరించారు. రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొత్త వెంకటశివరావు, నాయకులు దొప్పలపూడి రమేష్ బాబు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా వ్యవసాయంలో నష్టాలను ఎదుర్కొని రైతులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని తెలిపారు. ఈ సంవత్సరం పొగాకు సాగుతో నష్టాలు మరింత పెరిగాయన్నారు. పెదనందిపాడు పుసులూరు, ప్రత్తిపాడు మండల కేంద్రంలో ఇద్దరు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా రైతుల వద్ద ఉన్న చివరి పొగాకు కాడ మిగలకుండా కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రైతు సంఘం నాయకులు బండి శంకరయ్య, కన్నెగంటి చంద్రారావు, మదమంచి అప్పారావు లు మాట్లాడారు. రాస్తారోకో దగ్గరకు మండల వ్యవసాయ అధికారి సుబ్రహ్మణ్యం వచ్చి తన ద్వారా కూడా పై అధికారులకు తెలియజేస్తామని హామీ ఇచ్చారు. ధర్నాలో రైతు సంఘం నాయకులు నల్లమోతు రాజేంద్ర, జంపని రామారావు, ముద్దన వెంకటేశ్వర్లు, దేవరకొండ శ్రీనివాసరావు, కాపు వెంకట సుబ్బారావు, శాఖమూరి రంగనాయకులు, కొల్లా వెంకయ్య చౌదరి, కొమ్మలపాటి శ్రీనివాసరావు, షేక్ బషీర్, గుంటుపల్లి వెంకటేశ్వర్లు, మండవ సింగయ్య, రాజుపాలెం కోటయ్య, పెద పోలయ్య, చెరుకు శ్రీను, కొమ్మినేని శ్రీనివాసరావు, చాగంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు రైతులకు అండగా ఉంటాం

**డీసీఎంఎస్ చైర్మన్ వడ్రాణం హరిబాబు నాయుడు**



**గుంటూరు మేజర్ న్యూస్ :** రైతులు పండించిన పొగాకు చివరి ఆకు వరకు కొనుగోలు చేసి వారికి అండగా ఉంటామని డిసిఎంఎస్ చైర్మన్ వడ్రన్ హరిబాబు నాయుడు భరోసా ఇచ్చారు. ఫిరంగిపురం మండలం తక్కెళ్లపాడు గ్రామలో నల్లబర్లీ పొగాకు ఉత్పత్తులను కొనుగోలు పై రైతులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి హరిబాబు నాయుడు హాజరయ్యారు. ముందుగా రైతు సోదరులతో కలిసి పొగాకు మండీలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, గౌరవ వ్యవసాయ శాఖ మంత్రివర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాల మేరకు మార్క్ ఫెడ్, డీసీఎంఎస్ ద్వారా నల్లబర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారని చెప్పారు. గుంటూరు జిల్లాలోని చిలకలూరిపేట మార్కెట్ యార్డ్, యడ్లపాడు,పెదకాకాని, చుట్టుగుంట ప్రాంతాలలో ప్రారంభించామని మరో రెండు రోజుల్లో కాకుమాను మండలంలో కూడా కోనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్నామని వెల్లడించారు. రైతులెవ్వరూ అధైర్యపడకుండా ఉండాలని.. రైతులకు ఏ కష్టం రాకుండా చూసుకునే బాధ్యత ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని భరోసా ఇచ్చారు. ఇప్పటికీ రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతుల యొక్క పంటను కొనుగోళ్ళు చేసి సుమారు రూ.300 కోట్ల రూపాయల పైచిలుకు ను నేరుగా రైతన్నల బ్యాంకు ఖతాలలో జమ చేయడం జరిగిందని వివరించారు. కనీస మద్దతు ధరపై నిర్ణయం తీసుకునేందుకు నిరంతరం ఉన్నత అధికారులతో ప్రభుత్వం సమీక్షలు నిర్వహించడం వల్ల రైతులకు త్వరితగతిన న్యాయం జరుగుతుందిని తెలిపారు. కార్యక్రమంలో మార్క్ ఫెడ్ డీఎం నరసింహారెడ్డి, డీసీఎంఎస్ మెనేజర్ హరగోపాల్, మండల వ్యవసాయాధికారులు తదితరులు పాల్గొన్నారు.



### కార్యకర్తలకు

# పార్టీ కట్టుబడి ఉంటుంది

**- ఎమ్మెల్యే జూలకంటి**

**- ప్రమాద భీమా చెక్కును అందజేసిన ఎమ్మెల్యే**

**సూర్య మేజర్ న్యూస్ కారంపూడి:** కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ కట్టుబడి పనిచేస్తోందని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో కారంపూడి మండలం, నరమాలపాడు గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త మదరాజు రవికుమార్ మృతి చెందాడు. ఈ సందర్భంగా పార్టీ సభ్యత్వం తీసుకున్న రవికుమార్ కుటుంబ సభ్యులకు మంగళవారం కారంపూడి లో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రమాద భీమా రూ. 5 లక్షల నగదు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యకర్తల కష్టాలను ఎరిగి, నిత్యం వారి అభ్యున్నతి కోసం పార్టీ అధినేత చంద్రబాబు పరితపిస్తూ ఉంటారని అయన అని అన్నారు. . పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తను ఆపత్కాలంలో భీమా ద్వారా ఆదుకోవడం గొప్ప విషయమన్నారు. ప్రమాదాల్లో కుటుంబ సభ్యులను కోల్పోయిన కుటుంబాలకు పార్టీ ప్రమాద భీమా కొంతమేరకు అండగా నిలుస్తోందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కారంపూడి మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### జులై 9న జరిగే దేశ వ్యాప్త సమ్మెను

# జయప్రదం చేయండి

**- ఏఐటీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు పిలుపు**



నరసరావుపేట మేజర్ న్యూస్ :ఈరోజు సత్తెనపల్లి రోడ్డు ఆయిల్ మిల్లు వద్ద జులై 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత సమ్మెను విజయవంతం చేయాలని అందరికీ కరపత్రాలు సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడు తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాల పైన నరేంద్ర మోడీ అవలంబిస్తున్న ఆర్థిక విధానాల్ని వ్యతిరేకిస్తూ ఉద్యోగ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించడం జరుగుతుందని ఈ సమ్మెలో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు దేశ సంపదను ఆదానే అంబానీలకి తాకట్టు పెడుతూ అప్పనంగా దేశ సంపదని అప్పజెవటాన్ని కార్మిక సంఘాలుగా ఏఐటీయూసీగా తీవ్రంగా ఖండిస్తున్నామని రద్దు చేయాలని పెరిగినటువంటి ధరలను తగ్గించాలని విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రభుత్వ రంగులను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ జరిగే సమ్మెలో కార్మికులందరూ పాల్గొనాల ని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి కార్యనిర్వహణ అధ్యక్షులు ఉప్పలపాటి రంగయ్య పార్టీ కార్యదర్శి సత్యనారాయణ రాజు రోడ్డ అంజిరెడ్డిసిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్కె చిన్న జాను సైదా ఏఐటీయూసీ నాయకులు సిహెచ్ నాగేశ్వరావు తోట నరసింహారావు కొవ్వూరి బాబు సూర్యనారాయణ అరుణ్ బాబు జోజి శ్రీను గోవిందు ఆదినారాయణ మణికంఠ శీను అంజిలక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

### పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా

# డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



నరసరావుపేట మేజర్ న్యూస్ : పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ని వైయస్ జగన్మోహన్ రెడ్డినియమించడంతో ఈరోజు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయనను సందర్శించడానికి వచ్చిన పార్టీ నాయకులు మరియు కార్యకర్తలతో కార్యాలయంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా నియోజవర్గం నుంచి వచ్చిన నాయకులు ,కార్యకర్తలు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కి శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ,మిఠాయిలు పంచుకుంటూ జై గోపిరెడ్డి, జై జగన్ నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్గా తనకు ఈ పదవి ఇచ్చినందుకు రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డికిధన్యవాదాలుతెలుపుకుంటున్నాననీ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పలనాడు జిల్లాకు ఒక ప్రత్యేకత ఉన్నదని, నరసరావుపేట నియోజకవర్గం రాష్ట్రంలోని చరిత్ర కలిగిన నియోజకవర్గమని,అటువంటి పలనాడు జిల్లాకు నన్ను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్గా నియమించటం ఎంతో సంతోషంగా ఉన్నదని, జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో అందరినీ కలుపుకొని పోయి ,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను దిగ్విజయం చేస్తానని, జిల్లా ముఖ్యంగా పల్నాడు జిల్లా అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కి మరియు కాసు మహేష్ రెడ్డి కి , బొల్లా బ్రహ్మనాయుడు కి, నంబరు శంకర్రావు కి ,విడుదల రజిని కి ,సుధీర్ గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుకుంటూ, ముఖ్యంగా జిల్లా అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సలహాలు స్వీకరిస్తూ, వారితో సంప్రదింపులు జరుపుతూ పార్టీని పటిష్టం చేస్తానని, అందరూ సమన్వయకర్తలతో పార్టీకి సంబంధించిన విషయాలను ఎప్పటికప్పుడు,సంప్రదింపులు చేసుకుంటూ,వారి సలహాలు స్వీకరిస్తూ జిల్లాలో పార్టీ బలోపేతం చేసే దిశగా పనిచేస్తానని ఈ పదవి రావడం నా ఒక్కడి విజయం కాదని నియోజకవర్గ కార్యకర్తల కష్టం ఫలించి ,మా నియోజకవర్గ కార్యకర్త బలం గుర్తించి నాకు ఈ పదవి ఇచ్చినందుకు అధిష్టానానికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. 2029 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొని రావాల్సిందిగా కార్యకర్తలందరికీ పిలుపునిస్తూ, తిరిగి రాష్ట్రంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి గెలిపించుకుంటామని తెలియజేసారు..



### రాష్ట్ర బిజెపి అధ్యక్షులుగా ఎన్నికైన పివి మాధవ్‌కు

# అభినందనలు తెలిపిన చుండూరు ఉమామహేశ్వర రావు

దుగ్గిరాల, మేజర్ న్యూస్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన పి.వి. మాధవ్ కు గుంటూరు జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి చుండూరు ఉమామహేశ్వరరావు మంగళవారం అభినందనలు తెలిపారు. పట్టభద్రుల నియోజకవర్గం నుండి శాసనమండలికి ఎన్నికై నిరంతరం ప్రజల కోసం పోరాటం చేసి ఏబివిపి,విజేవైఎం రాష్ట్రీయ స్వయం సేవకులుగా క్రమశిక్షణతో నడిచి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేసిన మాధవ్ కు నేడు రాష్ట్ర బిజెపి అధ్యక్షుల పదవి వరించి నందుకు చుండూరు ఉమామహేశ్వరరావు అభినందనలు తెలిపారు .రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన మాధవ్ కు చుండూరు తో పాటు మండలంలోని బిజెపి పార్టీ కార్యకర్తలు పలువురు అభినందనలు తెలిపారు.

# ఘనంగా ఎస్ బిఐ ఆవిర్భావ దినోత్సవం

మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్ : మాచర్ల పట్టణంలోని రామా టాకీస్ లైన్ మెయిన్ బ్రాంచ్ నందు ఎస్ బి ఐ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా బ్రాంచ్ ఆవరణలో ఖాతాదారుల సమక్షంలో బ్రాంచ్ చీఫ్ మేనేజర్ ఎం. సతీష్ కుమార్ కేక్ కట్ చేసి బ్యాంకు ఉ ద్యోగులకు, ఖాతాదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఖాతాదారులతో జరిగిన సమావేశంలో చీఫ్ మేనేజర్ సతీష్ కుమార్ మాట్లాడుతూ ఎస్బిఐ బ్యాంకు ఎలా ఏర్పడిందనే వివరాలను తెలియజేశారు. ఖాతా పుస్తకాల నిర్వహణ నుండి నేడు కంప్యూటర్ ద్వారా ఖాతాదారులకు మేరుగైన సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. కరెంట్ ఖాతాలు, పర్సనల్ ఖాతాలు, ఉద్యోగుల కు శాలరీ ఖాతాలు ఇలా రకరకాల ఖాతాలతో ఖాతాదారులకు సేవలు అందిస్తున్నట్లు వివరించారు. ప్రజలు నాడు భద్రత కొరకు నగదు డిపాజిట్ చేయడం, విత్ డ్రా చేయడం కు పరిమితమైనట్లు తెలిపారు. నేడు రుణ సౌకర్యాలు కూడా రకరకాలుగా విస్తరించినట్లు తెలిపారు. ఖాతాదారులకు తక్కువ ప్రీమియంతో బీమా, ప్రమాద బీమా లాంటి సౌకర్యాలను కూడా అందిస్తున్నట్లు తెలిపారు. వ్యాపారులకు ఓడి సౌకర్యం కల్పించి తక్కువ వడ్డీతో వారి వ్యాపార ఉన్నతికి సహకారం అందిస్తున్నట్లు వివరించారు. మరింత మెరుగైన సేవలను తమ



ఖాతాదారులకు అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం గావించారు. అనంతరం ఖాతాదారులకు సిబ్బందికి కేక్ మిఠాయిలను పంపిణీ చేసి తమ ఆనందాన్ని వారితో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు సిబ్బంది అశోక్ కుమార్, సునీల్ కుమార్, పున్నారావు, యశ్వంత్, రాజన్, చంద్రమోహన్, బాబు నాయక్, రత్నశ్రీ, శిరీష, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# దుగ్గిరాల, చింతలపూడి గ్రామాలలో పొలం తెలుస్తుంది



దుగ్గిరాల, మేజర్ న్యూస్ .దుగ్గిరాల మండల పరిధిలోని చింతలపూడి ,దుగ్గిరాల గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని దుగ్గిరాల మండల వ్యవసాయ అధికారి ఆర్ .విజయబాబు ఆధ్వర్యంలో జరిగింది. ఈకార్యక్రమంలో వరి విత్తనాలు పంపిణీ చేస్తూ, బిపిటి 5 2 0 4 రాయితీపై ప్రతి రైతు సేవ కేంద్రం నందు అందుబాటులో ఉన్నట్లుగా తెలిపారు .రైతులు. పంట సాగు దారు హక్కు పత్రం కార్డులు పొందడం వల్ల కలుగు ప్రయోజనాలు వ్యవసాయ శాఖ రాయితీపై ఇచ్చే విత్తనాలు ,సూక్ష్మ పోషకాలు ,జీవన ఎరువులు పొందవచ్చునని తెలిపారు .పంట నమోదు తో పంట నష్టం జరిగినప్పుడు భూ యజమాని కాకుండా సాగుదారునికి నష్టపరిహారం పొందవచ్చునని ,బ్యాంకులో లో రుణాలు పొందవచ్చునని మండల వ్యవసాయ అధికారి ఆర్. విజయబాబుతెలిపారు. ప్రతి ఒక్క రైతు తమ యొక్క సాగు వివరాలను విత్తనం విత్తిన వెంటనే తమ పరిధిలోని రైతు సేవ కేంద్రం నందు నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు .ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన నందు ఇన్సూరెన్స్ నందు ప్రతి ఒక్క రైతు నమోదు కాబడి పంటల భీమా కొరకు ప్రీమియం ఎకరాకు 800 రూపాయల చొప్పున చెల్లించ వలసినదిగా తెలియజేశారు. రాయితీపై టార్పాలిన్లు, జింకు వ్యవసాయ శాఖ ద్వారా అందించవలసిందిగా రైతులు కోరారు . ఈకార్యక్రమంలో వ్యవసాయ అధికారి ఆర్. విజయబాబు, వి. నరసింహారావు, ఎన్ .చిరంజీవి ,ఏఈఓ లు ప్రజ్ఞానబాబు, దివ్యశ్రీ, వి ఏ ఏ లు లావణ్య, సుధా, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అంబటిని అభినందించిన దయాసాగర్



గుంటూరు, మేజర్ న్యూస్: మాజీ మంత్రి అంబటి రాంబాబును విశ్రాంత ఐఆర్ఎస్ అధికారి మేకతోటి దయాసాగర్ అభినందించారు. ఇటీవల గుంటూరు పశ్చిమ నియోజకవర్గ నూతన సమన్వయకర్తగా అంబటి రాంబాబు నియమితులైనారు. ఈ సందర్భంగా రాంబాబును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. రాంబాబు నియామకం వల్ల గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో వైకాపా పూర్వవైభం సంతరించుకుంటుందని దయాసాగర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఉపాధ్యాయులు దర్శి నిర్మల, రహంతుల్లా సేవలు ఆదర్శనీయం

## - ఎంఈఓ సత్యనారాయణ

పెదకూరపాడు (మేజర్ న్యూస్) : ఉపాధ్యాయులు దర్శి నిర్మల, రహంతుల్లా లు పాఠశాల అభివృద్ధికి చేసిన సేవలు ఆదర్శనీయమని పెద్దకూరపాడు మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ పేర్కొన్నారు. మండల కేంద్రమైన పెద్దకూరపాడు గ్రామంలోని హెచ్ డబ్ల్యు పాఠశాలలో గత 8 సంవత్సరాలుగా దర్శి నిర్మల, రహంతుల్లా లు ఉపాధ్యాయులు గా విధులు నిర్వహిస్తూ ఈ విద్యా సంవత్సరం నిర్వహించిన కౌన్సిలింగ్లో వేరే పాఠశాలలకు బదిలీ అయ్యారు. వీరు హెచ్ డబ్ల్యు పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల ఉన్నతికి ఎంతో కృషి చేసి స్థానికుల మన్ననలు పొందారు. వారి సేవలను పురస్కరించుకొని మంగళవారం హెచ్ డబ్ల్యు పాఠశాలలో, పాఠశాల హెచ్ఎం రాయపూడి సాంబశివరావు, శీలంనేని సాంబశివరావుల ఆధ్వర్యంలో వీరిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ సత్యనారాయణ గ్రామ పెద్దలు బెల్లంకొండ రాంగోపాల్రావు బెల్లంకొండ శేషగిరి షేక్ ముస్తఫా లు పాల్గొని వారిని ఘనంగా సత్కరించారు. ప్రస్తుత పాఠశాల ఉపాధ్యాయ బృందం వీరిని దుశ్శాల వాలతో, పుష్పగుచ్ఛాలతో, మేమేంటోలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ గత 8 సంవత్సరాలుగా పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల ఉన్నతికి కృషి చేసిన ఉపాధ్యాయులు దర్శి



నిర్మల, రహం తుల్లాలు అందరికీ ఆదర్శప్రాయమని వారి సేవలను కొనియాడారు. అనంతరం సన్మాన గ్రహీతలైన ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు అంకిత భావంతో తమ విధులను నిర్వహించటం తమ కర్తవ్యం గా భావించాలన్నారు. తమ విధుల్లో భాగంగానే బాధ్యతాయుతంగా తమ విధులను నిర్వహించామన్నారు. గత 8 సంవత్సరాలలో తమకు సహకరించిన గ్రామ పెద్దలకు విద్యార్థుల తల్లిదండ్రులకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కనకదుర్గమ్మ వారధి పై

# రెపరెపలాడుతున్న బిజెపి జెండాలు



దుగ్గిరాల ,మేజర్ న్యూస్. రాష్ట్ర భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షులుగా పివి మాధవ్ ఎన్నికైన సందర్భంగా కనకదుర్గమ్మ వారిధి పై బిజెపి జెండాలు రెపరెపలాడుతున్నాయని జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి చుందూరు ఉమామహేశ్వరరావు ఆనందం వ్యక్తం చేశారు. రానున్న కాలంలో ఇక రాష్ట్రంలో మాధవ్ నాయకత్వంలోబిజెపి జోరు అందుకుంటుందనే ఆశాభావాన్ని ఉమామహేశ్వరరావు. వ్యక్తపరిచారు.

# డాక్టర్స్ , ఆడిటర్స్‌ను సన్మానించిన - రోటరీ క్లబ్ సభ్యులు



నరసరావుపేట మేజర్ న్యూస్ : డాక్టర్స్ డే మరియు ఆడిటర్ డే సందర్భంగా స్థానిక వినుకొండ రోడ్ లో ఉన్న రోటరీ కమ్యూనిటీ భవనంలో మంగళవారం నరసరావుపేట రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 2025, 26 సంవత్సరానికి, నూతనంగా ఎన్నికైన రోటరీ క్లబ్ అధ్యక్షులు షేక్ కరీం మొహిద్దీన్ పర్యవేక్షణలో డాక్టర్ గార్లపాటి కృష్ణ కాంత్ మరియు ఆడిటర్ చేకూరి సాంబశివరావు లను దుస్సాల వాళ్ళతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సమాజంలో వైద్యుల ప్రాముఖ్యతను గుర్తించి, వారిని ప్రశంసించేందుకు, భారతదేశంలో గత 34 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం జులై ఒకటో తేదీన జాతీయ వైద్యుల దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. అలాగే ఆడిటర్లు అంటే కంపెనీల చట్టాలు మరియు నిబంధనలకు లోబడి ఉన్నాయని నిర్ధారించుకోవడానికి ఆర్థిక రికార్డుల ఖచ్చితత్వాన్ని పరిశీలించి నిర్ధారించడానికి అధికారం కలిగిన ఒక ప్రొఫెషనల్. వృత్తి అని,ఆడిటర్లు వ్యాపారాన్ని ఎలా మెరుగ్గా నడపాలనే దానిపై చిట్కాలతో సహా వారి ఫలితాలను తెలియజేస్తారనీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో పి.డి.జి. తాళ్ల రాజశేఖర్ రెడ్డి, రోటరీ క్లబ్ డైరెక్టర్స్ ఎస్.కే. జిలాని మాలిక్, జమ్ముల రాధాకృష్ణ, పాశం కృష్ణారావు, మామిడి సుబ్బారావు, పోటు అచ్యుత్, మేళ్లచెరువు సుమిత్ర కుమార్, మురారి శెట్టి వెంకటేశ్వరరావు, రాయల శ్రీనివాసరావు, కాకుమాను శ్రీనివాసరావు, లింగ ఆంజనేయులు, పులిపాటి రమేష్, కొత్తూరి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.....

# ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం





దుగ్గిరాల, మేజర్ న్యూస్ .దుగ్గిరాల గ్రామంలోని ప్రైమరీ హెల్త్ సెంటర్లో మంగళవారం ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకలను నిర్వహించారు .డాక్టర్ బి.సి రాయ్ .జన్మది.నం ను పురస్కరించుకొని ప్రతి ఏడాది జులై 1న భారత ప్రభుత్వం జాతీయ వైద్యుల దినోత్సవం గా గుర్తించిన మీదట దుగ్గిరాల పి హెచ్ సి లో వైద్యులు ఏ. రెహమాన్, ఇందిర కేక్ కట్ చేసి సిబ్బందికి పంపిణీ చేశారు. డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేట ర్ అధికారి వంకదార సుబ్బారావు, సూపర్వైజర్ భాగ్య లలిత కుమారి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెదకూరపాడులో ఉపాధి హామీ పనుల పరిశీలన

పెదకూరపాడు (మేజర్ న్యూస్) : మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన ఫీడర్ ఛానల్ పనులను ఏపీఓ కోటమ్మ మంగళవారం పరిశీలించారు. కాలువలో పనులు చేసేటప్పుడు పురుగులు, విషసర్పాల ప్రమాదం ఉన్నందున జాగ్రత్తలు పాటించాలని ఆమె సూచించారు. కొలతల ప్రకారం పని చేస్తేనే పనికి తగ్గ వేతనం లభిస్తుందని కోటమ్మ తెలిపారు.





## కళ్ళ అధ్యాపకునికి డాక్టరేట్ ప్రదానం

గుంటూరు, మేజర్ న్యూస్: కళ్ళ హరనాధరెడ్డి ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ లో ప్రొఫెసర్ గా పని చేస్తున్న నాగరాజు పోతులకు రాయలసీమ విశ్వవిద్యాలయం పి ఎచ్ డి రీసెర్చ్ డిగ్రీ ప్రధానం చేశారని కళాశాల డైరెక్టర్ డా!! ఎం ఉమాశంకర రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇతను "ఏ స్టడీ ఆన్ ది పోర్ట్రేల్ ఆఫ్ దళిత్స్ స్ట్రగుల్ ఇన్ సెలెక్టెడ్ దళిత్ షార్ట్ ఫిక్షన్" అనే అంశం పై వ్యాస గ్రంధాన్ని సమర్పించినారు. ఈ రీసెర్చ్ డిగ్రీ పూర్తి చేయడానికి డా!! వి వేంకట బసవ రావు, రాయలసీమ విశ్వవిద్యాలయ సంచాలకులు సహాయకులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బివిఎస్ రెడ్డి, కళాశాల హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ విభాగాధిపతి డాక్టర్ శ్రీనివాసులు, కెరీర్ గైడెన్స్ విభాగాధిపతి డా!!! పి ఎల్ మాధవరావు పి ఎచ్ డి డిగ్రీ పొందిన డా!! నాగరాజును అభినందించారు.

## గోరంట్ల వెంకటేశ్వర స్వామి హుండీ లెక్కింపు



గుంటూరు, మేజర్ న్యూస్:గోరంట్లలో ఉన్న వెంకటేశ్వరస్వామి వారి దేవస్థానం హుండీ లెక్కింపు కార్యక్రమం మంగళవారం జరిగింది. మొత్తం 2 నెలల 6 రోజులకు రూ. 8,17,530లు ఆదాయం వచ్చినట్లు దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి డి.వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### ఎన్టీఆర్ భరోసా పింఛన్

## గొప్పవరం అన్న బొప్పిడి శ్రీను



బొల్లాపల్లి మేజర్ న్యూస్:ఎన్టీఆర్ భరోసా పింఛన్ గొప్పవరం అని కొనియాడారు బొల్లాపల్లి మండలం మాజీ తెలుగుయువత అధ్యక్షులు పేరూరుపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొప్పుడి శ్రీనివాస్ పేరూరుపాడు గ్రామంలో ఉదయాన్నే మొదలైన పింఛన్ల పంపిణీ సందడి లబ్ధిదారులకు పింఛన్లు అందజేస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు కాసరగడ్డ లింగయ్య కాట్ల.రామయ్య బీసీ నాయకులు పేరుసోముల లింగయ్య పాల్గొన్నారు

### చెక్-క్లీన్ -కవర్ విధానం ద్వారా

# దోమల ఉత్పత్తిని నివారించవచ్చు



తెనాలి, మేజర్ న్యూస్ : దజాతీయ డెంగ్యూ మాసోత్సవాలను పురస్కరించుకొని పట్టణంలోని పాత ప్రభుత్వ ఆసుపత్రి వద్ద నుండి అవగాహన ర్యాలీను ఉపవైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈరుగుల అన్నపూర్ణ ప్రారంభించారు. ఈ ఆమె మాట్లాడుతూ జూలై 1వ తేదీ నుండి జూలై 31వ తేదీ వరకు మన భారతదేశం మొత్తం డెంగ్యూ వ్యాధి పట్ల అవగాహన కలిగించేందుకు మాసోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డెంగ్యూ వ్యాధి ఆర్బో వైరస్ వలన వస్తుందని ఒకరి నుంచి మరొకరికి ఆడ ఎడీస్ దోమ కాటు వలన వ్యాప్తి చెందుతుందని తెలిపారు ఈ దోమలు మంచినీటిలోనూ వర్షపు నీటిలోనూ తమ గుడ్లను పెట్టి సమ సంతతిని ఉత్పత్తి చేసుకుంటాయని తెలిపారు దోమలు నీటిలో గుడ్లు పెట్టిన దగ్గర నుంచి పెద్ద దోమగా మారటానికి 8 నుంచి 10 రోజుల సమయం పడుతుందని కనుక ప్రజలు ఇంటి లోపల ఇంటి బయట ఉన్న నీటి నిల్వలను వారానికి కనీసం ఒక్కసారైనా శుభ్రం చేసుకొనవలెనని తెలిపారు అందుకు ప్రభుత్వము ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాల్సిందిగా సూచించారు. జిల్లా మలేరియా అధికారి తలాటం మురళీకృష్ణ సుబ్బరాయణం మాట్లాడుతూ చెక్– క్లీన్ ,కవర్ అను విధానం ద్వారా దోమల పుట్టుక, వాటి వృద్ధిని నిరోధించవచ్చునని తెలిపారు. అనగా నీటి నిలువలను వారానికి ఒక్కసారైనా చెక్ చేసుకొని ఆ నీటి నిల్వలను శుభ్రపరచుకొని వాటిపై మూతలతో కవర్ చేసుకొనుట ద్వారా దోమలు గుడ్లు పెట్టే అవకాశం లేక దోమల యొక్క ఉత్పత్తి తగ్గిపోతుందని తద్వారా డెంగ్యూ ,చికెన్ గునియా ,జికా వైరస్ వంటి వ్యాధుల వ్యాప్తిని అరికట్టవచ్చునని తెలిపారు. తెనాలి మున్సిపల్ ఆరోగ్యఅధికారి మొవ్ వఏసుబాబు మాట్లాడుతూ ప్రజలు కాలవలలో చెత్తాచెదారం వేయుట వలన నీటి ప్రవాహమునకు అడ్డుపడి దోమలు వృద్ధి చెందడానికి అవకాశం కలుగుతుందని , కనక ప్రజలు మున్సిపల్ సిబ్బందికి మాత్రమే తడి చెత్త పొడి చెత్తను వేరువేరుగా అందజేయాలని కోరారు. అనంతరము నందుల పేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ వేముల ప్రియాంక మాట్లాడుతూఎవరైనా జ్వర పీడితులు ఉన్నట్లయితే తెనాలి పట్టణంలో గల ప్రభుత్వ ఆసుపత్రి నందు గాని లేదా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో గాని సంప్రదించడం ద్వారా తగు పరీక్షలు,, వ్యాధి నిర్ధారణ మరియు మందులను కూడా ఉచితముగా పొందవచ్చునని తెలిపారు . అనంతరము డాక్టర్ పాల్ రాజు స్కూల్ ఆఫ్ నర్సింగ్ విద్యార్థినీలతో ఆరోగ్య కార్యకర్తలు, వార్డ్ హెల్త్ సెక్రటరీలు, ఆశా కార్యకర్తలతో తెనాలిలోని ప్రధాన వీధులలో దోమలపై వ్యతిరేక నినాదాలు చేయుచు, ర్యాలీ నిర్వహించి అనంతరము శివాజీ చౌక్ వద్ద మానవ హారము తో డెంగ్యూ పై ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు సహాయ మలేరియా అధికారి ధరావత్ రాజునాయక్ తెనాలి సహాయ మలేరియా అధికారి చిరసాని ప్రభాకరరెడ్డి తెనాలి పట్టణ మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్, గ్రామీణ సబ్ యూనిట్ అధికారి వంగల పున్నారెడ్డి, తెనాలి ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి, ఫైలేరియా సీనియర్ హెల్త్ ఇన్స్పెక్టర్ గుద్ధంటి రవికుమార్ ,ఆరోగ్య పర్యవేక్షకులు దీపాల శ్రీనివాసరావు, బండారు మల్లేశ్వరరావు, దాసరి మల్లేశ్వరరావు, తిరువీధుల శివరామ ప్రసాద్, పుష్పలత, ఆరోగ్య కార్యకర్తలు రషీద్, నవీద్ ,కరిముల్లా, శ్రీనివాసరావు, వేణుగోపాల్, శరత్ బాబు, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ జంగం శ్యామ్, క్షయ వ్యాధి విభాగ పర్యవేక్షకులు రవి కుమార్, లెప్ర సొసైటీ కోఆర్డినేటర్ రమణయ్య, తెనాలి పట్టణ వార్డ్ హెల్త్ సెక్రటరీస్, ఆరోగ్య కార్యకర్తలు ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

### రాష్ట్రంలో మారుతున్న

# పేద, బలహీనవర్గాల జీవితాలు: చీఫ్ విప్ జీవీ



వినుకొండ మేజర్ న్యూస్ : వినుకొండలో పింఛన్ల పంపిణీలో పాల్గొన్న చీఫ్ విప్ జీవీ, డీసీసీబీ ఛైర్మన్ మక్కెన రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చినదగ్గర్నుంచి పేద, బలహీనవర్గాల జీవితాల్లో కొత్తవెలుగులు వస్తున్నాయని, ప్రతి ఇంటికీ ప్రభుత్వ పథకాల ఫలాలు అందుతున్నాయని అన్నారు చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. గడిచిన ఏడాదిలో ఒక్క పింఛన్లకే రూ. 34వేల కోట్లు వ్యయం చేశారని, అన్నిరకాల సంక్షేమపథకాలకు రూ.లక్ష కోట్లకు పైగా వెచ్చించిన ఘనత కూట మి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబుది అన్నారు. ఫలితంగానే ప్రభుత్వం,.. పథకాల సాయంతో ప్రజల జీవితాల్లో కొత్త మార్పును చూస్తున్నామన్నారు. వినుకొండ 3వ వార్డు ఇందిరా నగర్ లో మంగళవారం నిర్వహించిన సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ కార్యక్రమం లో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్ మొత్తాన్ని అందించారు. అదేవిధంగా వారి సంక్షేమాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు ప్రతి నెల 1వ తేదీ... సెలవు వస్తే ముందు రోజు ఇంటింటికీ రంఛనుగా పింఛను ఇవ్వడం కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. సామాజిక భద్రతా పింఛన్ ద్వారా వృద్ధులు, వితంతు వులు, వికలాంగులు, ఆర్థికంగా వెనుకబడిన వారికి అందుతున్న ఆర్థిక సహాయం వారి జీవన నాణ్యతను మెరుగుపరచడానికి ఉపయోగపడుతోందన్నారు. అందుక్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చూడటం తమ బాధ్యత అని ఉద్ఘాటించారు.





## కూటమి ప్రభుత్వం అందజేసిన దుస్తులతో పాఠశాలకు హాజరైన విద్యార్థినులు

దుగ్గిరాల, మేజర్ న్యూస్ .దుగ్గిరాల గ్రామంలోని బాలి కో న్నత పాఠశాల లోని విద్యార్థు నులకు కూటమి ప్రభుత్వం అందజేసిన దుస్తులతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ శోభా దేవి. ఆధ్వర్యంలో అసెంబ్లీకి హాజరైన విద్యార్థు నులు. బెల్లుకు బిల్లుకు పరిమితం కాకుండా పాఠశాలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయిరాలు ఎస్ శోబాదేవికి, విద్య న భ్యసిస్తున్న బాలిక పుట్టినరోజు సందర్భంగా మనీ ప్లాంట్ ను అందజేయడం జరిగిందన్నారు. బాలి. కోన్నత పాఠశాలకు నూతనంగా బ్యూటీ మరియు వెల్నెస్ ఒకేషనల్ ట్రైనర్ గా జిల్లా అధికారులు. బాలికల పాఠశాలకు ఉపాధ్యాయిని నియమించినట్లు పాఠశాల హెచ్ఎం ఎస్ శోభా దేవి తెలిపారు.

### శిరిగిరిపాడు నుంచి
# ఇంటింటికి శ్రీకారం
### - ఎమ్మెల్యే జూలకంటి



వెల్దుర్తి మేజర్ న్యూస్ : ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నెల రోజులు పాటు నిర్వహించే సుపరిపాలనలో తొలి అడుగు – ఇంటింటికి టీడీపీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నియోజకవర్గ పార్టీ శ్రేణులకు మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం 8.30 నిమిషాలకు వెల్దుర్తి మండలం, శిరిగిరిపాడు గ్రామంలో ఇంటింటికి టీడీపీ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామని ఆయన వెల్లడించారు. ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించేందుకే ఇంటింటికీ టీడీపీ కార్యక్రమాన్ని అధిష్ఠానం రూపొందించిందని వివరించారు. అలానే మై టీడీపీ యాప్ ను ప్రతిఒక్కరూ డౌన్ లోడ్ చేసుకుని.., పార్టీ కేడర్ చేస్తున్న పనులను అందులో అప్లోడ్ చేయాలని ఆయన చెప్పారు. ఏడాది పాలనను ఈ నెల రోజు పాటు నియోజకవర్గ ప్రజలకు వివరించేందుకు యూనిట్, క్లస్టర్, బూత్ ఇంచార్జ్ లు, గ్రామ, వార్డు, మండల, నియోజకవర్గ స్థాయి కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్తకర్తలు కలిసికట్టుగా పని చేయాలని ఎమ్మెల్యే జూలకంటి కోరారు.

### పింఛను కార్యక్రమంలో పాల్గొన్న
## రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు
## దాసరి కోటేశ్వరరావు



బొల్లాపల్లి మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి పిలుపుమేరకు ఎన్టీఆర్ భరోసా అవ్వ తాతలకి 4000, వికలాంగులు కి 6000,వితంతులకి, వంటార మహిళలకి, డప్పు కార్మికులకి చర్మకార్మికులకి 4000 చెప్పున పల్నాడు జిల్లా బొల్లాపల్లి మండలం వెల్లటూరు ఎస్సీ కాలనిలో పింఛనలు పంచడం జరిగింది. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఎస్సీ సెల్ తెలుగు దేశంపార్టీ ఉపాధ్యక్షులు దాసరి కోటేశ్వరరావు మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు గత ఎలక్షన్ ముందు చెప్పిన మాట తప్పకుండ ఈ పింఛన్లు ఇవ్వడం జరుగుతుంది అని అన్నాడు. ఈ కార్యక్రమం లో పాల్గొన్నావారు సచివాలయం సిబ్బంది వెల్లటూరు సర్వేర్ కిరణ్ , మేడేపల్లి చందరావు, మేడేపల్లి నాగేశ్వరావు, పేరిటి ఇస్సాకు, మేడేపల్లి పెద్ద దావీదు, రెడ్డిబోయిన ప్రభుదాసు, మేడేపల్లి శాసయ్య, మేడేపల్లి సుబ్బారావు, చెన్నూరి పెద్ద గురవయ్య, మేడేపల్లి సింహాద్రి, దొరెపల్లి పెద్ద నాశరబాబు, పట్రా పెద్ద గలీయ్యా, దాసరి రాజేష్, మేడేపల్లి నాగయ్య, మేడేపల్లి పెద్ద నరసయ్య,మరియు చెన్నూరి చిన్న గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

# మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన: కన్నా



సత్తెనపల్లి మేజర్ న్యూస్: పట్టణ సిపిఎం ఆఫీస్ నందు డాక్టర్స్ డే సందర్భంగా ప్రజాశక్తి వారిచే నిర్వహించబడిన మెగా వైద్య శిబిరాన్ని సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ, జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే ప్రారంభించారు. అనంతరం కన్నా మాట్లాడుతూ.. ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మెడిసిన్ అందజేస్తారని అందరూ...ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉచితంగా వైద్య శిబిరాన్ని నిర్వహించినందుకు ప్రజాశక్తి యాజమాన్యం, విలేకర్లకు, డాక్టర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో వివిధ హోదాలో వున్నా రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఇంటి ఇంటికి వెళ్లి పెన్షన్లు పంపిణీ చేసిన కన్నా...**

ఇంటి, ఇంటికి వెళ్లి వృద్ధులకు దివ్యాంగులకు అర్హులైన లబ్ధిదారులకు కన్నా లక్ష్మీనారాయణ పెన్షన్లు పంపిణీ చేశారు. పేదల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ద్వారా లక్షలాది మంది నిరుపేదలకు ఆర్థిక భరోసా లభిస్తుందని కన్నా చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు సత్తెనపల్లి పట్టణంలోని 16వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఇంటి, ఇంటికి వెళ్లి కన్నా లక్ష్మీనారాయణ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ, వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### రపారపా వైకాపాను
# శాశ్వతంగా లేవకుండా చేయాలి: చీఫ్ విప్ జీవీ






వినుకొండ మేజర్ న్యూస్ :రాష్ట్ర ప్రజలు 151 నుంచి 11 సీట్లకు పడేసినా బుద్ధి తెచ్చుకోకుండా రపారపా భాషతో చెలరేగి పోతున్న వైకాపాను శాశ్వతంగా లేవకుండా చేయాలని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అందరికీ పిలుపునిచ్చారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. జగన్ పోతు పోతూ 10.5 లక్షల కోట్లు అప్పులు వారసత్వంగా ఇచ్చినా సంక్షేమం, అభివృద్ధిని పరుగులు తీయిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఇచ్చే అసలు మద్దతు అదే అన్నారాయన. 65లక్షలమందికి ఒకేసారి రూ.1000 పింఛన్ పెంచిన ముఖ్యమంత్రి చంద్రబాబుకి, జగన్‌కు ఎక్కడైనా పోలిక ఉందా అని ప్రశ్నించారు. వినుకొండలోని గంగినేని కల్యాణ మండపంలో మంగళవారం నాయకులతో నియోజకవర్గస్థాయి సమావేశం నిర్వహించారు. సుపరిపాలనలో తొలిఅడుగు– ఇంటింటికీ తెలుగుదేశం ప్రచారానికి సంబంధించిన గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జులై 2 నుంచి నెల పాటు ఇంటింటికీ తిరిగి ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. పింఛన్ల మొత్తం పెంపు, అన్న క్యాంటీన్ల పునః ప్రారంభం, మత్స్యకార భరోసా, తల్లికి వందనం పథకాలు ప్రభుత్వం అమలు చేసిందని, ఈనెలలో అన్నదాతా సుఖీభవ, ఆగస్టులో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించేందుకు రంగం సిద్ధం చేసిందని వివరించాలన్నారు. నియోజకవర్గంలో చేస్తున్న, చేయబోయే అభివృద్ధి పనుల్ని వివరించాలని తెలిపారు. జగన్ హయాంలో ఒక్కరికే అమ్మఒడి అందితే కూటమి ప్రభుత్వం ఇద్దరు, ముగ్గురు పిల్లలు ఉన్నప్పటికీ తల్లికి వందనం ఇస్తున్నామని అన్నారు. చంద్రబాబు చెప్పిన దానికంటే మెరుగ్గా పనిచేయాలని, మంచి ఫలితాలు అందుకోవా లని, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రిలోకేష్ పనిచేస్తున్నారని.. ఉచితగ్యాస్ సిలిండర్‌పై ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని తెలిపారు. ఈ నెలాఖరు లోపు అన్నదాత సుఖీభవ నిధులు రైతుల ఖాతాల్లో జమకానున్నాయని... ఈ వివరాలన్నీ ప్రజలకు తెలియజేయా లన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ నినాదంలో భాగంగా 2చోట్ల ఎన్డీయే ప్రభుత్వం ఉండబట్టే రాజధాని అమరావతి, పోలవరం, విశాఖ ఉక్కుకు నిధులు వచ్చాయన్న చీఫ్‌విప్ జీవీ ఆ విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కూడా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. తొలి ఏడాదిలోనే ఇన్ని పథకాలు ఇచ్చింది కూటమి మాత్రమే అన్నారు. ఇదే స్ఫూర్తితో ప్రతిఏడాది కొత్త పథకంతో ప్రజలకు మేలు చేద్దామని ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పంగా పెట్టుకున్నారన్నారు. ఆర్థిక ఇబ్బందుల్ని అధిగమిస్తూ కొత్త పథకాలు ప్రవేశ పెట్టాలనేది ఆయన ఆలోచనగా తెలిపారు. ఇదే సమయంలో మంత్రి లోకేష్ యువతకు ప్రాధాన్యం ఇస్తూ పార్టీకి కొత్త ఉత్తేజం తీసుకుని వస్తున్నారని అన్నా రు . క్షేత్రస్థాయిలో బూత్ కన్వీనర్లు, కో బూత్ కన్వీనర్లలో బాగా పనిచేసిన వారికి అభినందలు తెలిపారు. డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, మానుకొండ శివప్రసాద్, కౌన్సిలర్లు, మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్స్ డే - పలువురు వైద్యులకు ఘన సన్మానం



సత్తెనపల్లి మేజర్ న్యూస్: డాక్టర్స్ డే సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ సత్తెనపల్లి టౌన్ ఆధ్వర్యంలో పట్టణం లోని పలువురు ప్రముఖ వైద్యులను కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా సీనియర్ లయన్ కంబాల వెంకటేశ్వర రావు మాట్లాడుతూ... 1991జులై 1వతేదిని భారత ప్రభుత్వం జాతీయ వైద్యుల దినోత్సవంగా ప్రకటిం చిందన్నారు. ఈరోజున ప్రఖ్యాత వైద్య నిపుణుడు, పశ్చిమ బెంగాల్ రెండవ ముఖ్యమంత్రి డా..బిధాన్ చంద్రరాయ్ పుట్టిన రోజును పురస్కరించుకొని భారత ప్రభుత్వం జాతీయ వైద్యుల దినోత్సవం గా ప్రకటించిందన్నారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు వీరాంజనేయులు, కార్యదర్శి రమేష్, మాజీ అధ్యక్షులు కిషోర్, మంచికంటి వెంకటేశ్వర రావు, కోట వెంకటేశ్వర్లు, విష్ణు, కొండవీటి రాజు, భావన్నారాయణ, పెద్దింటి వెంకటేశ్వర్లు, వివిఆర్ కృష్ణమాచార్యులు పాల్గొన్నారు. వైద్యులు సుధాకరరావు, డా.ఆళ్ల శారద, డా.స్మిత, డా.చిరంజీవి, డా.సాయికృష్ణ, సత్తెనపల్లి ఏరియా ప్రభుత్వ వైద్యశాల సూపరడెంట్ డా.లక్ష్మణరావు, ఆయుర్వేద డా.వి.వి.ఆర్. కృష్ణమా చార్యులను ఘనంగా సన్మానించారు.అదేవిధంగా డాక్టర్స్ డే సందర్భంగా సత్తెనపల్లి గవర్నమెంట్ హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ లక్ష్మణరావును శాలువా తో సత్కరించారు.

# అమ్మా.. పింఛన్ సక్రమంగా అందుతుందా?

- పింఛన్ల పంపిణీతో సంతోషంగా ఉన్నారా ?
- ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిస్తున్నాం
- స్వయంగా పింఛన్లు పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

అమ్మా. ప్రతి నెలా ఒకటో తేదీన పింఛన్లు అందిస్తున్నారా? పింఛన్ డబ్బులతో మీరు ఆనందంగా ఉన్నారా? స్వయంగా కుటుంబ సభ్యుల మీద ఆధారపడకుండా మీ జీవనం గడుస్తుందా? అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే పింఛన్లదారిలతో మాట్లాడారు. గుంటూరులోని 1415, 17 వార్డుల్లో లబ్ధిదారులకు మంగళవారం పింఛన్లు ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ ప్రతి నెలా ఒకటో తేదీ రాష్ట్రంలో పింఛన్ల పండుగ జరుగుతుందని, ఈ సందర్భంగా అర్హుల చిరునవ్వుల్లో ఆనందాలు కనిపిస్తున్నాయని చెప్పారు. గత ప్రభుత్వం నాలుగేళ్లకుగాను వెయ్యి రూపాయలు పింఛన్ పెంచితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం ఒక నెలలోనే రూ.4 వేలకు పెంచిందని తెలిపారు. ఏ ఒక్క విద్యార్థి చదువు మధ్యలో ఆగకూడదనే కృత నిశ్చయంతో తల్లి వందనం అమలు చేశామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో తల్లికి వందనం కార్యక్రమం విజయవంతంగా నిర్వహిస్తామని వెల్లడించారు. ప్రతి ఇంట్లో ఏ ఒక్క విద్యార్థి చదువుకు దూరం కాకూడదని సదుద్దేశంతో ఈ కార్యక్రమం అమలు చేశారని వెల్లడించారు పింఛన్ల పంపిణీ ద్వారా ప్రతి కుటుంబంలో వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని చెప్పారు తద్వారా తమ కుటుంబంలో ఎవరిపై ఆధారపడకుండా స్వతంత్రగా జీవించే విధంగా హక్కు కల్పించినఘనత సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని వెల్లడించారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అభివృద్ధి పథా పయనిస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు. పింఛన్లు అందుకున్న ప్రతి ఒక్కరూ సీఎం చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలుపుతున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరులో బాలుడు యశ్వంత్ కుటుంబానికి తోపుడు బండి అందజేత

- స్పందించిన గివింగ్ బ్యాక్ టు సొసైటీ
- బాలుడి తల్లి రాధికకు కలెక్టర్ చేతుల మీదుగా తోపుడు బండి అందజేత
- సొసైటీకి కృతజ్ఞతలు తెలిపిన బాలుడి కుటుంబ సభ్యులు



**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు నగరంలోని వెంకట్రావుపేటకు చెందిన అలవాల యశ్వంత్ అనే బాలుడి కుటుంబానికి గివింగ్ బ్యాక్ టూ సొసైటీ ఆసరాగా నిలిచింది. జీజీహెచ్ రైల్వే స్టేషన్ వైపు ఉన్న తమ కుటుంబానికి జీవనాధారమైన టిఫిన్ బండిని తొలగించారని, ఆస్పత్రి బయట ఎక్కడైనా టిఫిన్ బండి పెట్టుకునేందుకు అవకాశం కల్పించాలని సోమవారం కలెక్టర్‌కు యశ్వంత్ అనే బాలుడు విజ్ఞప్తి చేశాడు. ఆ విషయం మీడియాలో ప్రచారం కావడంతో గివింగ్ బ్యాక్ టూ సొసైటీ స్పందించింది. మంగళవారం జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి చేతుల మీదుగా బాలుడి తల్లి అలవాల రాధికకు గివింగ్ బ్యాక్ టూ సొసైటీ సహకారంతో టిఫిన్ బండి అందజేశారు. తమ కుటుంబానికి జీవనోపాధి కల్పించే విధంగా కొత్త టిఫిన్ బండి అందజేసిన గివింగ్ బ్యాక్ టూ సొసైటీ ప్రతినిధులకు బాలుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ గివింగ్ బ్యాక్ టూ సొసైటీ ప్రతినిధుల సేవా కార్యక్రమాలను అభినందించారు. సేవా భావంతో చేసే కార్యక్రమాలు ఎంతో సంతృప్తినిస్తాయన్నారు. సమాజసేవ ప్రతి ఒక్కరికీ ఆదర్శం కావాలన్నారు. జీవితంలో ఉన్నతస్థాయికి ఎదిగిన ఎవరైనా సరే సమాజం కోసం తమ సంపాదనలో కొంత భాగాన్ని కేటాయించాలని, మరీ ముఖ్యంగా ఉన్నత కుటుంబాలకు చెందిన వారు దీన్నో బాధ్యతగా భావించాలని కలెక్టర్ సూచించారు.

## పొగాకు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి : జేసీ



**గుంటూరు, మేజర్ న్యూస్ :** పెదకాకాని మండలం పెదకాకాని గ్రామం నందు సెంట్రల్ వేర్హౌస్ పెదకాకానిలో జాయింట్ కలెక్టర్ భార్గవ్ తేజ్ రైతు శ్రేయస్సే ప్రధానంగా భావించిన బార్లీ పొగాకు కొనుగోలుకు మంగళవారం నిర్ణయించారు. ప్రభుత్వం హెచ్.డి.బి.ఆర్.జి బార్లీ పొగాకు కొనుగోలు చేస్తుందని చెప్పారు. రాష్టంలో ఇప్పటివరకు 11 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతుల దగ్గర నుంచి కొనుగోలు ప్రారంభించింది. ప్రస్తుతం గుంటూరు జిల్లాలో 2 కేంద్రాలు ప్రారంభించి, అదనంగా ఇంకొక సెంటర్ కూడా కాకుమాను లో తొందరలో ఏర్పాటు చేయటానికి నిర్ణయించామన్నారు. ఇందుకోసం సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు జిల్లా లో 67 మంది దగ్గర 219 టన్నుల పొగాకు ఉత్పత్తులను కొన్నారు. ప్రతి రోజు ప్రతి సెంటర్ లో సుమారు 30 టన్నులు కొనుగోళ్లు జరుగుతాయాన్నారు. కావున ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలని అడిగి తెలుసుకున్నారు. రైతులు పొగాకు కొనుగోలు కేంద్రానికి వచ్చేటప్పుడు తప్పనిసరిగా తమ షెడ్యూల్ ప్రకారం మాత్రమే రావాలని, బెయిల్‌లని 25 కిలోలకి తగ్గకుండ, 150 కిలోలకి మించకుండా కట్టుకొని, తేమ శాతం 20% మించకుండా తీసుకొని రావాలని సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ అధికారి ఐతా.నాగేశ్వరరావు, మార్కుఫెడ్ జిల్లా మేనేజర్ తాటిగుట్ల. నరసింహారెడ్డి, పొగాకు కొనుగోలు ప్రాజెక్ట్ మేనేజర్. రమేష్, తాసిల్దార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.


18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో 'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరునా కృతజ్ఞతాభివందనాలు.
ఫ్రం... పి. బాలు ( చిన కొండయ్య )
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777


# ఇసుకను ముందస్తుగా డంపింగ్ యార్డుల్లో నిలువ చేయాలి

**జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశం - కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం**




**గుంటూరు, జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

జిల్లాలో వర్షకాలం నేపథ్యంలో నిర్మాణ అవసరాలకు అనుగుణంగా ఇసుకను ముందస్తుగానే ప్రత్యేకమైన డంపింగ్ యార్డులలో నిల్వ చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని డిఆర్‌సి సమావేశ మందిరంలో జరిగిన జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ, జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ సమావేశ ఎజెండా అంశాలకు సంబంధించి నిర్దేశిత నిబంధనలు ప్రకారమే ఇసుక తవ్వకాలు, అమ్మకాలు జరిగేలా నిరంతరం పర్యవేక్షించేందుకు రెవెన్యూ అధికారులను సంబంధిత తహశీల్దార్లను సమన్వయం చేసుకొంటూ మైనింగ్ శాఖ అధికారులు నియమించాలన్నారు. ఇసుక అమ్మకాలు జరిగే ప్రాంతాల వద్ద ధరలు తెలియచేసే బోర్డులు, సీసీటీవీలు, ఏర్పాటు చేయాలని, సంబంధిత తహశీల్దార్లు తనిఖీలు చేసి నివేదిక అందించాలన్నారు. ఏపీ స్పేస్ అప్లికేషన్ సెంటరు నివేదిక ప్రకారం జిల్లాలో 2021-2024లో నిబంధనలకు విరుద్ధంగా ఇసుక త్రవ్వకాలు జరిపిన ఏజెన్సీలకు నోటీసులు ఇవ్వాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో ఏర్పాటు చేస్తున్న స్టాక్ పాయింట్లు ప్రధాన రహదారులకు సమీపంలో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్టాక్ పాయింట్‌ల నుంచి వసూలు చేసేందుకు నిర్దేశించిన రవాణా చార్జీలపై ఇసుక వినియోగదారుల నుంచి అభిప్రాయాలు సేకరించాలన్నారు. రిజర్వాయర్‌లో ఇసుక పూడికతీతకు సంబంధించి ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల సరిహద్దు ప్రకారం ప్యాకేజీలను సిద్ధం చేసి టెండర్లు పిలవటానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఖాజావలి, జిల్లా మైన్స్ జియాలజీ అధికారి డి.శ్రీవెంకట సాయి, తెనాలి ఆర్‌టిఓ శ్రీహరి, జిల్లా భూగర్భ జలవనరుల శాఖ డీడీ వందనం, డీఆర్డీఏ పీడీ విజయలక్ష్మీ, ఏపి పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ ఎండి.నజీమా బేగమ్, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# రోటరీ అవార్డ్స్‌లో నరసరావుపేటకు 14 అవార్డులు




**నరసరావుపేట మేజర్ న్యూస్ :** 2024,25 రోటరీ సంవత్సరానికి, నరసరావుపేట రోటరీ క్లబ్ డిస్టిక్ 3150 వారు అందించినటువంటి సేవలకు హైదరాబాద్ లో జూన్ 29న జరిగినటువంటి డిస్టిక్ 3150 రోటరీ అవార్డ్స్ లో, నరసరావుపేట రోటరీ క్లబ్ వారు 14 అవార్డులు కైవాసం చేసుకున్నారు. అందులో రెండు వ్యక్తిగత హోదా అవార్డులు కూడా పొందడం జరిగింది. ఈ ఘన విజయానికి కారకులైన క్లబ్ అధ్యక్షులు కపిలవాయి రాజేంద్రప్రసాద్, సెక్రెటరీ సాతులూరి శివ కుమార్ లకు, డిస్టిక్ 3150 రోటరీ గవర్నర్ శరత్ చౌదరి చేతులమీదుగా అవార్డులను స్వీకరించారు. క్లబ్ సర్వీస్, పబ్లిక్ సర్వీస్, హెల్త్ సర్వీస్, యూత్ సర్వీస్ విభాగలలో అవార్డు లను సాధించారు. అదేవిధంగా వ్యక్తిగత కేటగిరీ లో పిల్లర్ ఆఫ్ ద క్లబ్ అవార్డును మామిడి సుబ్బారావు,అఫ్రీషియేషన్ అవార్డు అసిస్టెంట్ గవర్నర్ మేళ్లచెరువు సుమిత్ర కుమార్ పొందారు. వీరిని పి.డి.జి. కేపి. రంగారావు,తాళ్ళ రాజశేఖర రెడ్డి,నరసరావుపేట రోటరీ క్లబ్ నూతన అధ్యక్షులు షేక్ కరీం మొహిద్దిన్,రోటరీ క్లబ్ మాజీ అధ్యక్ష, కార్యదర్శులు మరియు రోటరీ క్లబ్ డైరెక్టర్స్,ఎస్.కే.జిలాని మాలిక్, పాశం కృష్ణారావు, కాకుమాను శ్రీనివాసరావు,పోటు అచ్యుత్,జమ్ముల రాధాకృష్ణ, మురారి శెట్టి వెంకటేశ్వరరావు, రాయల శ్రీనివాసరావు,కపిలవాయి రమేష్ చంద్ర దత్తు, చేకూరి సాంబశివరావు, పిడుగురాళ్ల రోటేరియన్ డాక్టర్ విష్ణు బాబు, మాచర్ల రొటేరియన్ డాక్టర్ రామకోటయ్య, నరసరావుపేట రొటేరియన్స్ ప్రముఖ డాక్టర్లు అభినందనలు తెలిపారు....

# జడ్పీ చైర్మన్‌ను కలిసిన ఎస్ఇ అశోక్

**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్**

గుంటూరు జిల్లా పరిషత్ ఛాంబర్ లో మంగళవారం నూతనంగా విధులలో చేరిన పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ పర్యవేక్షక ఇంజనీర్ (ఎస్ ఇ) జి. అశోక్ జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా ను మర్యాద పూర్వకంగా కలసి బొకేటను అందిం చారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ నందు పెండింగ్ లో ఉన్న అన్ని పనుల పై చర్చించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన అశోక్ ను చైర్పర్సన్ అభినందిం ఇచారు.

